జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 30 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6




# విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి**: ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆది కర్మయోగి కార్యక్రమం క్రింద ఉన్న

మిగతా 2 లో...



# జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- ఎన్నికలకు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా జిల్లా యంత్రాంగం
- ఎన్నికల కోసం బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి లకు 2 విడుతలలో, గ్రామపంచాయతీ ఎన్నికలను 3 విడతల్లో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా జిల్లా యంత్రాంగం
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎస్ ఈ సి ఐ. రాణి కుముదిని ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్, ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి సీలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎస్ ఇ సి ఐ. రాణి కుముదిని మాట్లాడుతూ ....... తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎస్ ఇ సి ఈ ఎన్నికల షెడ్యూల్ ను సోమవారం ప్రకటించిందని

మిగతా 2 లో...

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- తంగేడుతో ముస్తాబు..
- అంగరంగ వైభవంగా బతుకమ్మ ఏర్పాట్లు
- ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం సద్దుల బతుకమ్మతో ముగింపు
- సద్దుల బతుకమ్మలను కార్యక్రమాని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం





**టేకులపల్లి, సెప్టెంబర్29, ప్రజాజ్యోతి:** బతుకమ్మ వేడుకల్లో చివరి రోజున 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధిస్తారు. ఈ ఏడాది ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) తిథి సోమవారం సద్దుల బతుకమ్మను నిర్వహించారు. ఈ సద్దుల బతుకమ్మ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో

మిగతా 2 లో...

# నేడు భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరికకు చేరనున్న గోదావరి

- ఎగువ నుంచి భారీగా వస్తున్న వరదతో జిల్లా అధికారుల అప్రమత్తం
- వరద ముంపులో చర్ల, కూనవరం రహదారులు
- ఆర్టీసీ సర్వీసుల నిలిపివేత
- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశం
- పరిస్థితిని సమీక్షిస్తున్న భద్రాచలం సబ్ కలెక్టర్ , ఎస్పీలు



**భద్రాచలం, సెప్టెంబరు 29, ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి వరద తగ్గేదేలే అన్నట్లుగా తన ప్రతాపం చూపుతోంది. గత వారం రోజులుగా

మిగతా 2 లో...

# రవాణా సౌకర్యానికి ముందడుగు

- అశ్వారావుపేటకు బస్సు డిపో దమ్మపేట మందలపల్లి బస్టాండ్ లు ఆధునికరణ
- మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు నిధులు మంజూరు... ఎమ్మెల్యే జారే
- 83మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ కేంద్రంలో బస్ డిపో ఏర్పాటుతో రవాణా సౌకర్యానికి ముందడుగు పడుతుందని ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో ఉన్నామని నిత్యం 5వేలు నుండి 7వేలు వరకు ప్రయాణికులు ప్రయాణాలు చేస్తున్నారన్నారు. అశ్వారావుపేటలో బస్ డిపో ఏర్పాటు

మిగతా 2 లో...

## విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలి

(మొదటి పేజీ తరువాయి...)

130 గ్రామ పంచాయతీలలో విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం అత్యవసరమని అన్నారు, గ్రామాల అభివృద్ధి కోసం బోర్వెల్ మరమ్మతులు, కొత్త బోర్వెల్ లు, రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, వ్యవసాయ ఆధునికీకరణ, డ్రోన్ల వినియోగం, ట్రాక్టర్లు, వాటర్ సెట్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, విద్యార్థుల కోసం డైనింగ్ హాల్స్, వైద్య సౌకర్యాలు, గ్రామాలలో పంట విస్తీర్ణం వివరాలు వంటి అంశాలను చేర్చి నివేదికలు సమర్పించాలని సూచించారు. సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆది శేవా కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసే ప్రక్రియను ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు, అక్టోబర్ 2న ఆది కర్మయోగి అభియాన్ అమలవుతున్న 130 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలనీ, ఆ గ్రామసభలలో ప్రజల అవసరాలు, అభివృద్ధి సూచనలు, కార్యాచరణలపై చర్చించి వాటిని ప్రణాళికల్లో ప్రతిబింబింపజేయాలని తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సంబంధిత శాఖలు పారదర్శకంగా, సమయపాలనతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## రవాణా సౌకర్యానికి ముందడుగు



(మొదటి పేజీ తరువాయి...)

దమ్మపేట మండలపల్లి లలో బస్టాండ్ ల ఆధునీకరణ విషయం గురించి ప్రతిపాదనలు పంపిన వెంటనే ఆమోదించి మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ నియోజకవర్గంలో బస్టాండ్ లు అభివృద్ధి ఆధునీకరణకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, నియోజకవర్గంలో నాలుగు బస్టాండ్ లు ఉన్నాయని ఆధునికరించడం ద్వారా ప్రయాణ సౌకర్యం మెరుగవుతుందన్నారు. అలానే గండుగులపల్లి నుండి గోపాలపురం రహదారికి 20 కోట్లు మంజూరయ్యాయని నియోజకవర్గంలోని చంద్రుగొండ, అన్నపూరెడ్డిపల్లి మండలాలలో పంట పొలాలకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేసుకునేందుకు రూ.2.84 కోట్లు మంజూరయ్యాయన్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ అభివృద్ధి పరిచేందుకు రూ.15 కోట్లకు ప్రతిపాదనలు పంపామని, నిధులు రూ.15 కోట్లు మంజూరయ్యాయన్నారు.మున్సిపాలిటీ భవన నిర్మాణనికి రూ. 7కోట్లు, దొంతుకుంట చెరువు అభివృద్ధికి రూ. 5కోట్లు మున్సిపల్ మార్కెట్ రూ. 1కోటి రూపాయలు పబ్లిక్ టాయిలెట్స్ కు రూ.50 లక్షలు కేటాయించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని రహదారుల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనుల కోసం ఇప్పటికీ రూ.25 కోట్ల అనుమతులు వచ్చాయని మరో రూ. 7.5 కోట్లకు ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రతి మండలానికి 10 గ్రామపంచాయతీలలో సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసేందుకు ఏడు కోట్లకు ప్రతిపాదనలు పంపామని మండలానికి నాలుగు గ్రామాలు పూర్తిగా సోలార్ విద్యుత్ తో తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ముస్లిం మైనారిటీ మహిళలకు మొదటి దఫలో 83 కుట్టు మిషన్లు పంపిణీ చేశామని రెండో దఫాలో మరో వంద కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, నియోజకవర్గంలోని 5 మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు



**ఇల్లందు, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** పట్టణంలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) ఆధ్వర్యంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దండు సారయ్య ఇంటి సమీపంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో భాగంగా శివశక్తి దండు సారయ్య ( సారిక చౌదరి) తన కుటుంబ సభ్యులతో కలిసి 11 అడుగుల బతుకమ్మను పేర్చి, మహిళలతో కలిసి ఆడి పాడారు. ఇల్లందు పట్టణ ప్రజలందరూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి...)



ఎంపీటీసీ (మండల పరిషత్ టెర్మినల్ కమిటీ), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ టెర్మినల్ కమిటీ), గ్రామ పంచాయతీ ఎన్నికలు మొత్తం ఐదు దశల్లో నిర్వహించినట్లు తెలిపారు, తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా, రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై పలు సూచనలు చేశారు, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై కలెక్టర్లు, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు రెండు విడతలలో జరుగుతాయని వివరించారు. ఈ మేరకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బంది నియామకం, మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం వంటి ఏర్పాట్లలో పూర్తిస్థాయిగా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి , జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్ , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరికకు చేరనున్న గోదావరి

(మొదటి పేజీ తరువాయి...)



20 అడుగుల నుంచి 45.70 మధ్యే ప్రవహిస్తోంది. ఈ నెలలో ఇప్పటికే నాలుగు సార్లు మొదటి ప్రమాద హెచ్చరికను దాటి మరోసారి ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి మంగళవారం ఉదయం వరకు రెండో ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే భద్రాచలం వద్ద సోమవారం సాయంత్రం 5 గంటలకు 45.30 అడుగుల వద్ద ప్రవహిస్తుండగా, 10,24,812 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది. గోదావరి ఉపనదులైన ఇంద్రావతి, ప్రాణహిత, వార్ధా నదీ పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ఎగువన మేడిగడ్డ, శ్రీరామాసాగర్ నుంచి 10 లక్షలకు పైగా క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో భద్రాచలం వద్ద సోమవారం వరద క్రమేపి పెరుగుతోంది. ఆదివారం రాత్రి 11 గంటలకు 43.80 అడుగులు ఉన్న గోదావరి అర్ధరాత్రి నుంచి పెరగడం ప్రారంభించింది. సోమవారం ఉదయం 8 గంటలకు 44.20, మధ్యాహ్నం 12 గంటలకు 44.80, 3 గంటలకు 45 అడుగులకు చేరుకుంది. అలాగే 5 గంటలకు 45.30అడుగులకు పెరిగింది. ఈ వరద మరింతగా పెరిగిమంగళవారం ఉదయం వరకు రెండో ప్రమాద హెచ్చరిక అయిన 48 అడుగులు దాటనుందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వరద మరింత వేగంగా పెరిగితే మూడో ప్రమాద హెచ్చరిక అయిన 53 అడుగులకు సైతం చేరే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

### గోదావరి వరదతో ఏజెన్సీ అస్తవ్యస్తం

భద్రాచలం వద్ద గోదావరి వరదతో చర్ల మార్గంలో తూరుబాక, కూనవరం మార్గంలో మురుమూరు వద్ద గోదావరి నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో భద్రాచలం నుంచి చర్ల, కూనవరం మార్గాల్లో ఆర్టీసీ బస్సులను నిలిపివేసారు. మరో వైపు చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. భద్రాచలంలో సైతం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టకు సూచించారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి...)



బతుకమ్మను పేరుస్తారు. సద్దులను నైవేద్యం పెట్టి, పూజలు చేస్తారు. అనంతరం రాత్రి వరకూ ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. పూలపండుగతో టేకులపల్లి కళకళలాడుతోంది. మండలంలో ఎక్కడ విన్న బతుకమ్మ పాటలే. తీరొక్క పువ్వులతో పేర్చే బతుకమ్మ సంబురాలతో మండలంలో సందడి నెలకొంది. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ నేడు. చివరిరోజు సద్దుల బతుకమ్మ... సందడి అంతా ఆ రోజే కనిపిస్తుంది. ఊరూవాడలు పూలవనాలుగా మారాయి. వాడవాడలా పూలపండుగ సంబరాలు జరుగుతున్నాయి. పెత్రామాస నుంచి దుర్గాష్టమి వరకు తీరొక్క పూలతో బతుకమ్మను పేరుస్తూ.. మహిళలు ఆడుతారు. బతుకమ్మ వేడుకల్లో ప్రతి రోజూ.. ఓ ప్రత్యేకత. రోజుకో ప్రత్యేకమైన నైవేద్యాన్ని గౌరమ్మ తల్లికి సమర్పిస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మ అంటే.. ఇక ఆ సందడే వేరు. బతుకమ్మ పండుగలో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది. 9వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించే మహిళలు 9 అంతరాలుగా బతుకమ్మను పేర్చనున్నారు. తంగేడు, గునుగు, కట్ల, బంతి, చామంతి, సీతజడలు వంటి పూలతో రోడ్లు పూలవనంలా మారాయి. సద్దుల బతుకమ్మకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాట్లను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళా మణులు ఆనందోత్సవాలతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా,ఇస్లావత్ రెడ్డి నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, గుడి పూడి సత్యనారాయణ గ్రామ పెద్దలు గ్రామస్తులు, మహిళా మణులు పాల్గొన్నారు.



# పగలే వెన్నెల

- పట్టపగలు వెలుగుతున్న లైట్లు
- ఆఫ్ చేయడం మరి చారా
- విద్యుత్ దుర్వినియోగం
- కెఓసి పిఓ అధికారి కార్యాలయం వద్దనే లైట్లు వెలుగుతున్న వైనం
- అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమా..
- ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ



**టేకులపల్లి, సెప్టెంబర్29, ప్రజాజ్యోతి:** కెఓసి పిఓ కార్యాలయ ప్రాంగణంలోని పట్టపగలే సెంట్రల్ లైటింగ్, చుట్టూ ఉన్న లైట్స్ వెలుగుతున్నాయి. కరెంట్‌ను వృధా చేస్తూ పగటి పూట కూడా లైట్స్ వెలుగుతున్నాయి.ఈ దృశ్యం టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ మైన్ లో కనిపించింది. డ్యూటీ సమయం ముగిసే సరికి లైట్లు ఆఫ్ చేయడం వచ్చిన అధికారులు ,వారి సొంత డబ్బు ఖర్చుపెట్టి కరెంట్ బిల్లు కట్టడం లేదు కదా అందుకే అంత నిర్లక్ష్యమా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వేళల్లో లక్షలలో జీతాలు తీసుకుంటూ వృత్తికి న్యాయం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి ఎలక్ట్రిషన్ లపై చర్యలు ఉంటాయా, సింగరేణి అధికారులకు ఈ పట్టింపులు ఉండవా పలువురు ప్రశ్నిస్తున్నారు. సింగరేణిలో పనిచేసే కాంటాక్ట్ కార్మికులు చిన్న తప్పు చేస్తే రోజులకొద్దీ వారాల కొద్ది డ్యూటీలు ఆపుతూ వారి కుటుంబ పోషణ భారంగా అవుతున్న వారి గురించి పట్టించుకోని సింగరేణి అధికారులు, వారి సంస్థలో పనిచేస్తున్న అధికారులు మాత్రం విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఇలాంటి తప్పులు ఎన్ని జరిగినా చూసి చూడనట్టు వదిలేస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనమని పలువురు తెలుపుతున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఎటువంటి చర్య తీసుకుంటారో అని పలువురు అడుగుతున్నారు. ఇది ఎక్కడో కాదండి పి ఓ కార్యాలయం ముందే లైట్ వెలుగుతుంటే అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టు ఉండడంపై అంతర్యమేమిటి. కరెంటు తయారీకి బొగ్గు మనమే ఇస్తున్నాం కదా కరెంట్ బిల్లు మన జేబులో నుంచి కట్టట్లేదు కదా అని నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టి సహకరించాలని పలువురు కోరుకుంటున్నారు.

## ఎల్చిరెడ్డిపల్లిలో ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నేతలు



**పినపాక, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి ):** పినపాక మండలం లోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో బతుకమ్మ వేడుకల సందర్భంగా ఎల్చిరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు వినూత్నంగా ముందుకొచ్చారు. మహిళలు బతుకమ్మలు ఆడుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని, వారి సాంస్కృతిక ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు ఆర్థిక సహాయం అందించారు.గ్రామస్థుల సమక్షంలో మహిళలకు నగదు సహాయం అందిస్తూ, వారి సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ ఉన్న కట్టుబాటును తెలియజేశారు.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. మహిళలు తమ సంప్రదాయ దుస్తుల్లో, తీరైన పాటలతో బతుకమ్మ ఆడుతూ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించారు. మండల కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, “తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మను ప్రోత్సహించడం మనందరి బాధ్యత. మహిళల సంస్కృతిక మరియు ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది,” అని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు కాంగ్రెస్ నేతల సానుభూతి చర్యను అభినందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు,కొప్పుల వీరస్వామి, తాల్లూరి కాంత్తయ్య, కొప్పుల రాంగోపాల్ , ఎట్టి సర్వేశ్వరరావు , ఎట్టి కార్తిక్, కొప్పుల రంజిత్, సత్రపల్లి సమ్మయ్య, వంకాయల జంపన్న, సత్రపల్లి పొట్టయ్య,గుగ్గిళ్ళ రమేష్, సత్ర పల్లి గోపాల కృష్ణ, కొప్పుల కళ్యాణ్, నాగెల్లి రమేష్, విష్ణు, ధోని, రామ్ పండు, సత్ర పల్లి రామారావు, సత్రపల్లి శ్రీను, కాళ్ళ సమ్మయ్య, కాళ్ళ నరసింహారావు, అఖిల్, చరణ్, అనిల్, ఇసంపల్లి సంతోష్, ఇసంపల్లి వెంకన్న, కోకిల నరసింహారావు, కాళ్ళ లక్ష్మణ్, కొప్పుల వెంకటేశ్వర్లు తదితురులు పాల్గొన్నారు.

## దసరా సెలవు తేదీని మార్చాలని కెఓసిలో కార్మికులు ధర్నా

- ఏఐటియుసి నాయకులు, కార్మికులు డిమాండ్



**టేకులపల్లి, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** కెఓసిలో ఉద్యోగులు దసరా సెలవుల చేతిని మార్చాలని ఏడిపి ఏఐటియుసి ఆద్వర్యంలో సోమవారం ఉదయం షిఫ్ట్ లొ కార్మికులు పిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంనిర్వహించారు. అనంతరం ఇంచార్జి మేనేజర్ రవి కుమార్ కు నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు మాట్లాడుతూసింగరేణి కార్మికులు ఎంతో ఘనంగా జరుపుకొనే దసరా పండుగ కార్మికులకు అనుగుణంగా సెలవు తేదీ అక్టోబర్ 3వ తేదీకి మార్చాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి దసరా ఒకేరోజు రావడంతో కార్మికులు కొంత అయోమయ పరిస్థితిలో ఉన్నారని కాబట్టి యజమాన్యం దీనిపై దృష్టి పెట్టి దసరా సెలవు తేదీని అక్టోబర్ 3వ తేదీకి మార్చాలని సింగరేణి యాజమాన్యాన్ని కార్మికులు,ఏఐటియుసి నాయకులు కోరారు. గాంధీ జయంతి, దసరా పండుగలు పూర్తి విరుద్ధ అని గాంధీ జయంతి నాడు ఎలాంటి హింస చేయకూడదని కానీ దసరా పండగ నాడు కార్మికులందరూ అమ్మ వారి గుడి కాడ మేకలు, కోడ్లు కోసుకునే సాంప్రదాయాలు ఉన్నాయి ఆయన తెలిపారు. కాబట్టి కార్మికులు కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకొనుటకు దసరా పండుగను అక్టోబర్3వ తేదీ కు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కమిటీ నాయకులు బానోత్ బాలాజీ,జిఎ శ్రీనివాస్ ,థల్ సింగ్, కనకరాజు, హథీరామ్, వినయ్, ఇబ్రహీం, శ్యామ్ సుందర్ ,శ్రీరాములు, రామకృష్ణ, ఐఎన్టీయుసి నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ



**గుండాల. ప్రజా జ్యోతి. 29.** సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువైన బతుకమ్మ ఘనంగా నిర్వహించారు సోమవారం మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాటు వద్ద గుండాల గ్రామ నలుమూలల నుండి మహిళలు తరలివచ్చి సద్దుల బతుకమ్మను అందంగా వైభవంగా ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు మహిళలు పోటీలు పడి వివిధ రకాల తో కూడిన పూలను బతకమ్మగా పేర్చుకొని బతుకమ్మ ఘాటు వద్దకు తీసుకువచ్చి ఆడారు పాడారు సాంప్రదాయ పదంగా బతుకమ్మలతో సంబరాలు నిర్వహించారు పోటాపోటీగా బతుకమ్మలను పేల్చారు వివిధ రూపాలతో బతుకమ్మలు దర్శనమిచ్చాయి ఈ బతుకమ్మలకు తిరు కొల్లూరి రామయ్య జ్ఞాపకార్ధ గా పట్వారి వెంకటేశ్వర్లు బహుమతులను అందజేశారు మొదట బహుమతి మూడు వేలు రెండో బహుమతి 2000 మూడో బహుమతి 1500 నాలుగో బహుమతి వెయ్యి రూపాయలు అందజేశారు.

## ఐశ్వర్యలక్ష్మి గా అమ్మవారు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:** భద్రాచలం బ్రాహ్మణ వీధిలో ప్రతీ ఏడాది సంప్రదాయ బద్ధంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఈసారి మరింత వైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిది రోజులపాటు భక్తి,శ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాల్లో ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేకమైన అలంకారంతో పూజల నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఎనిమిదవ రోజు (సోమవారం ) అమ్మవారు ఐశ్వర్యలక్ష్మి రూపంలో భక్తులకు అలంకార దర్శనమిచ్చారు.సరస్వతీదేవి రూపంలో సింహాసనంపై అలంకరించబడిన అమ్మవారు స్వచ్ఛమైన తెల్లటి వస్త్రాలు, పసిడి కిరీటం, ముత్యాల హారాలు ధరించి, కరుణామయమైన వదనంతో భక్తులను ఆశీర్వదిస్తూ దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు అమరవాది మురళీకృష్ణ మాచార్యులు మాట్లాడుతూ విద్య, జ్ఞానం, సంపద, ఐశ్వర్యానికి ప్రతీక అయిన ఐశ్వర్యలక్ష్మి రూపంలో అమ్మవారిని దర్శించుకుంటే జ్ఞానము సంపద సొంతమవుతాయని అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి రోజూ కొత్త కొత్త అలంకారాలతో అమ్మవారిని అలరించడం భద్రాచలం బ్రాహ్మణ వీధి ప్రత్యేకత. ఈ రోజు ఐశ్వర్యలక్ష్మి (సరస్వతీ) అలంకారంతో అమ్మవారిని దర్శించిన భక్తులు తమకు విద్య, జ్ఞానం, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎంపీడీవో సునీల్ కుమార్



**పినపాక, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో సునీల్ కుమార్ అన్నారు. సోమవారం పినపాక మండలం ఈ.బయ్యారం క్రాస్ రోడ్ లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన విజయవంతంగా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏమైనా అనుమానాలు, సందేహాలు, ఇబ్బందులుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకాంత ప్రార్ధన వేడుకలు



**ఆళ్ళపల్లి. సెప్టెంబర్29.ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని పెద్దూరు జీసస్ ప్రేర్ మందిరం చర్చి పాస్టర్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో సోమవారం సంఘ సభ్యులు అందరూ కలిసి కుటుంబ కూడికగా ఏకాంత ప్రార్ధన ఘనంగా జరుపుకున్నారు.ఏకాంత ప్రార్ధనకు ముఖ్యఅతిథిగా గుండాల వ్యవస్థాపకులు పాస్టర్ జయరాజు,హాజరై సంగస్తులకు దేవుని యొక్క మాటలను, నిత్యజీవితంలో, మంచిగా నిజాయితీగా ఉండాలని, వాక్య భాగంగా చెప్పారు. ఏసుప్రభు చేసిన బోధనలకు జీవితానికి ఆదర్శవంతంగా జీవించడం గర్వించదగిన విషయమన్నారు. సంఘ సభ్యులు క్రైస్తవ విశ్వాసులు కలిసి దేవుని ఆరాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆంధ్రయ,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డికి ఘన స్వాగతం



**పాల్వంచ (రూరల్ ), సెప్టెంబర్ 29,ప్రజా జ్యోతి:** సోమవారం పాల్వంచ పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.స్థానిక అంబేద్కర్ సెంటర్ లో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ ని శాలువా, బొకేలతో సత్కరించారు.ఎంపీ పాల్వంచలో పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, జాలె జానకి రెడ్డి, బద్ది కిషోర్,వై వెంకటేశ్వర రావు, పైడిపల్లి మహేష్,కాపర్తి వెంకటాచారి,ఉండేటి శాంతి వర్ధన్, ఎస్ కె చాంద్ పాషా,డిష్ నాగేశ్వర రావు,ఎర్రంశెట్టి మధు,వాసుమల్ల సుందర్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి,షేక్ భాషా,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,కటుకూరి శేఖర్,కొత్తపల్లి రవి,శ్రీలతా రెడ్డి,బండి నాగరాజు, బోగిని సందీప్,వాసుమల్ల సోమయ్య,బొందిలి రాంబాబు,కాపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక రిజర్వేషన్లలో ఎస్సీలకు అన్యాయం

- **మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్**

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:** జిల్లాలోని స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో షెడ్యూల్ కులాలపై తీవ్రమైన అన్యాయం జరిగిందని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ మండిపడ్డారు. సోమవారం సాయంత్రం భద్రాచలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో జరిగిన కుల గణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించగా, ఎస్సీలకు మాత్రం 2011 జనాభా లెక్కల ప్రకారం కేటాయించడం ఘోరమైన అన్యాయమని పేర్కొన్నారు. ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్ స్థానిక రిజర్వేషన్లలో కనపడకపోవడం ఆశ్చర్యకరమని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు. ఎన్నికల భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. ఈ అన్యాయం సవరించకపోతే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదని అల్లాడి పౌల్ రాజ్ స్పష్టం చేశారు.

## బతుకమ్మ సంబరాల్లో భాగంగా అన్న దాన కార్యక్రమం

- **అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ రుక్మిణి**



**చంద్రుగొండ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో సోమవారం అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీలోని బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ తొలి పండుగ బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. అందులో భాగంగానే ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసుకున్న బతుకమ్మ సంబరాల్లో మహిళలందరూ ప్రతిరోజు పాల్గొనటమే కాకుండా గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. గ్రామంలో ఉన్నవారందరినీ తొమ్మిది రోజులు పాటు ఒక్కచోట చేర్చి అందరూ కలిసిమెలిసి ఉండేలా చేసే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో బతుకమ్మ కమిటీ సభ్యులు అన్నదాత కోండ్రు చిన్న వెంకటేశ్వర్లు, మిర్యాల రఘుపతి, నారపోగు మధు, కొండ్రు కుమార్, నారపోగు రాంబాబు, కాకటి వెంకటేష్, నారపోగు సంజీవ రావు, చెరుకూరి శాంత కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఎం పాదయాత్రకు జన నీరాజనం



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:** చర్ల నుండి భద్రాచలం వరకు ప్రధాన రహదారిలో ధ్వంసమైన రోడ్లనువేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాదయాత్ర ప్రజల నీరాజనాలు అందుకు అందుకుంది. సోమవారం దుమ్ముగూడెం మండల కేంద్రం నుండి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగుతున్న ఈ పాదయాత్రలో స్థానికులు పార్టీ తీరుపై కాకుండా, రోడ్ల నిర్మాణం కోసం సమస్యలకు సంఘీభావం తెలుపుతూ పాల్గొంటున్నారు.కొత్త రోడ్డును వేసే వరకు పోరాటం ఆగదని సిపిఎం నేతలు స్పష్టం చేశారు. పాదయాత్రలో అగ్రభాగంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి, రేపాకుల శ్రీనివాస్, కే బ్రహ్మచారి, యలమంచి వంశీ, గడ్డం స్వామి, చిలకమ్మ, మర్మం చంద్రయ్య, బండారు శరత్, గంగ, మచ్చా రామారావు తదితరులు, అలాగే చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం పట్టణ కమిటీ నాయకత్వం పాల్గొని ప్రజా పాదయాత్రకు నాయకత్వం వహిస్తున్నారు. ఈ పాదయాత్ర ద్వారా సిపిఎం పార్టీ ప్రజలకు సేవ చేస్తూ, రోడ్ల సమస్యపై దృష్టి సారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# భద్రాచలంలో 10.2 కిలోల ఎండుగంజాయి పట్టివేత

- **గంజాయిని తరలిస్తున్న బైక్ స్వాధీనం**



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:** భద్రాచలంలో బైక్ పై తరలిస్తున్న 10.2 కేజీల ఎండు కేజీల ఎండు గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాలు... తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఆదేశాల మేరకు ప్రత్యేక దళం నిర్వహించిన తనిఖీలలో భద్రాచలం ఆర్టీఏ తనిఖీ కేంద్రం వద్ద 10.2 కిలోల ఎండుగంజాయి పట్టుబడింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ కె. తిరుపతి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై సిహెచ్ శ్రీహరి రావు సిబ్బంది ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆర్టీఏ చెక్పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వస్తున్న టివిఎస్ అపాచీ ద్విచక్ర వాహనాన్ని ఆపి పరిశీలించగా అందులో 10.2 కిలోల ఎండుగంజాయి లభ్యమైంది. ఈ గంజాయిని ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్ గిరి నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా సూర్యాపేట జిల్లా అమీనాబాద్‌కు చెందిన గోళ్ళ గణేష్, చిల్పకుంటకు చెందిన మూరగుండ్ల ఆనంద్ కుమార్ పట్టుబడ్డారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, ద్విచక్ర వాహనం, నిందితులను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్కు తరలించారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్, హనుమంతరావు, విజయ్, ఉపేందర్ పాల్గొన్నారు. గంజాయి రవాణా/ విక్రయానికి సంబంధించిన సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 2523కు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ ఎస్సై తెలిపారు.

## చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సహాయం



**ఇల్లెందు, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ ఏరియాకు చెందిన సాగర్ తల్లిదండ్రులను కోల్పోయిన అనాథగా పట్టణంలోని హోటల్ లో పని చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్నాడు. కొద్దిరోజుల క్రితం విజయవాడ హోటల్లో పని నిమిత్తం రైలు ప్రయాణం చేస్తుండగా అనుకోకుండా రైలు కింద పడి తన ఒక కాలును కోల్పోయాడు. సాగర్ కు జరిగిన ప్రమాదం గురించి పట్టణంలో స్థానిక జేబీఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యాభ్యాసించిన తన చిన్ననాటి స్నేహితులకు తెలిసిన వెంటనే మిత్రులందరికీ కలిసి తమవంతుగా సోమవారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కడారి వెంకటేష్, ఉపేందర్, యాహియా, గడ్డం శ్రీకాంత్, చిటికెల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దసరా సెలవు తేదీని మార్చాలి




**ఇల్లెందు, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:** సింగరేణిలో దసరా సెలవు తేదీని 3వ తేదీకి మార్చాలని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (గుర్తింపు సంఘం) ఆద్వర్యంలో సోమవారం ఇల్లందు ఏరియా అన్ని గనులు, డిపార్ట్మెంట్లు, కెఓసి, జెకెఓసి, ఏరియా వర్క్ షాప్, సిహెచ్పి, ఎస్ and పిసీ, హస్పిటల్ వద్ద ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులు ఎంతో ఘనంగా జరుపుకొనే దసరా పండుగ సెలవు తేదీ అక్టోబర్ 3వ తేదీకి మార్చాలన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి దసరా ఒకేరోజు రావడంతో కార్మికులు కొంత అయోమయ పరిస్థితిలో ఉన్నారని, యజమాన్యం దీనిపై ఆలోచించి దసరా సెలవు తేదీని అక్టోబర్ మూడుకు మార్చాలని కోరారు. గాంధీ జయంతి దసరా పండుగలు పూర్తి విరుద్ధ పండగల అని గాంధీ జయంతి నాడు ఎలాంటి హింస చేయకూడదని, కానీ దసరా పండగ నాడు కార్మికులందరూ అమ్మ వారి గుడి కాడ మేకలు కోసుకునే సాంప్రదాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్మికులు, కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకొనుటకు దసరా పండుగను అక్టోబర్ మూడో తేదీకి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, కొంగర వెంకటేశ్వర్లు, షెక్ ముస్తఫా, నూనె శ్రీనివాస్, దాట్ల వెంకటేశ్వర్లు, చాంద్ పాషా, రంజిత్ కుమార్, నాయకులు సైయద్ అజీజ్ పాష, దాట్ల శ్రీకాంత్, పైడి రాజు, జక్కుల శ్రీనివాస్, ఎస్ రవి, తిరుమల రావు, యాకబ్ పాష, పెరుగు వెంకటేశ్వర్లు, కన్యన్ మేగరాజ్, రెడ్డి, తురాయి సతీష్ కుమార్, వేంగళ రవి, ఎస్ ఐలయ్య, మహ్మద్ సలీమ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐశ్వర్య మహిళా శక్తికి ఆర్థిక సాయం



**చర్ల, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ):** సేవ చేయాలనే సంకల్పం ఉంటే ఎన్ని అవరోధాలు ఎదురైనా వాటిని అధిగమించ వచ్చు అని నిరూపిస్తూ చర్ల మండలంలోని తేగడ గ్రామంలోని ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ సభ్యులు ముందుకు దూసుకు పోతున్నారు. ఏ స్వార్థం లేకుండా సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటే గుర్తింపు దానంతట అదే వస్తుంది అని అనడానికి ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ సభ్యులే నిదర్శనం అని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ సభ్యులు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలకు ముగ్ధులై కమిటీ సభ్యులకు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని పాకలపాటి సత్యనారాయణ రాజు ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ కు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించి మంచి మనసును చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ సభ్యులు తేగడ గ్రామం లో ప్రజా సేవ చేస్తూ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు. భవిష్యత్ లో కూడా మంచి మంచి సేవా కార్యక్రమాలు చేయాలని వాటికి నావంతు సహయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## అష్టసిద్ధులు.. ఐశ్వర్యం కల్పించేది అమ్మే

- **ఐశ్వర్య లక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**



**భద్రాచలం, సెప్టెంబరు 29,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ దేవిశరన్ననవరాత్రోత్సవప్రయుక్త విజయ దశమి వేడుకల్లో భాగంగా శ్రీ లక్ష్మి తాయారు అమ్మవారు సోమవారంఐశ్వర్య లక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సంస్కృతంలో ఐశ్వర్యం అంటే ప్రభుత్వం,సంపద, అష్ట సిద్ధులు అని అర్థం. ఈశ్వరీనాం... సర్వబూతానం అని వేదం కీర్తిస్తోంది. సమస్త లోకానికి సంరక్షకురాలిగా లక్ష్మీదేవి ఉన్నారు. అటువంటి అమ్మను ఆరాధించడం వలన సమస్త సంపదలుకలుగుతాయని పురాణాలు తెలియజేస్తున్నాయని వైదిక సిబ్బంది పేర్కొంటున్నారు. అలాగే అమ్మవారికిసాముహిక కుంకుమార్చన, విష్ణు సహస్రనామ పారాయణం వైదిక సిబ్బంది పఠించారు. రామాలయంఆవరణలోని చిత్రకూట మండపంలో శ్రీరామాయణ పారాయణం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలోదేవస్థానం ఈవో దామోదర్రావు, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, వైదిక సిబ్బందిపాల్గొన్నారు. కాగా నేడు అమ్మవారు వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# తనిఖీలు షురూ...అమల్లోకి ఎన్నికల కోడ్

- **మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్..!**
- **ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు ప్రజలకు సూచనలు**



**పినపాక, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి ):** తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్రఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ (ఐటీ ), జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

### ››› సరైన పత్రాలు ఉంటేనే అనుమతి

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.

### ››› అధికారులకు చూపించాల్సిన ఆధారాలు:

బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి---

వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు---

ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు---

వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి.

# తూర్పు సేవాలాల్ మహారాజ్, జగదాంబ ఆలయంలో దసరా మహోత్సవాలు



**టేకులపల్లి,సెప్టెంబర్ 29,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని తూర్పు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్, సేవఘాట్ జగదాంబ దేవి ( మేరామా భవాని ) దేవాలయంలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు దసరా మహోత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్, జగదాంబ దేవాలయంలో కుల మత విభేదాలు లేకుండా మేరామా భవాని, దర్శించుకుని విజయదశమి మహోత్సవ నవరాత్రుల కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ స కుటుంబ సపరివార సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారికి కృపకు పాత్రులు కాగలరు అలాగే వాహన పూజ,మొదలైన ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ సభ్యులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భూక్య గన్నా నాయక్, ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, భూక్య కిషోర్ సింగ్ నాయక్, భూక్య లాలు నాయక్, బోడ మంచా నాయక్, మూడ్ హుస్సేన్ నాయక్, గూగులోత్ మాను నాయక్, భూక్య దళ్ సింగ్, ఇస్లావత్ జగన్నా నాయక్, హలవత్ స్వామి, భూక్య దాలియా,భూక్యా బాలాజీ, భూక్య దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సర్వంసిద్ధం ఎంపీడీవో రవి

- **24 గ్రామపంచాయతీలకు198 పాలింగ్ బూతులు.**
- **నేటి నుంచే కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు.**







**జూలూరుపాడు సెప్టెంబర్ 29( ప్రజాజ్యోతి ):** ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ మరియు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్ నీ ప్రకటించడంతో నేటి నుంచే కోడ్ ఆఫ్ కాండక్ట్ అమల్లోకి వస్తుందని ఎంపీడీవో తాళ్లూరి రవి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మండలానికి సంబంధించిన జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలు మరియు పోలింగ్ బూతులు వివరాలను వెల్లడించారు. జూలూరుపాడు మండలానికి సంబంధించి జడ్పిటిసి స్థానం 1 ఎంపీటీసీ స్థానాలు 10 మొత్తం 61 పోలింగ్ బూతులను ఏర్పాటు తెలిపారు. అదేవిధంగా 24 గ్రామపంచాయతీలు, 198 వార్డులకు గాను 198 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. మండల వ్యాప్తంగా 27,985 మంది ఓటర్లు ఉండగా, అందులో మహిళా ఓటర్లు 14,303, పురుష ఓటర్లు 13,681 ఉన్నట్లు ఆయన తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే ప్రొసీడింగ్ అధికారులకు ట్రైనింగ్ పూర్తి చేశామని, అదేవిధంగా జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి ప్రొసీడింగ్ అధికారులకు ఈరోజు శిక్షణ పూర్తి చేసినట్టు తెలిపారు. నేటి నుండి కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల నియమా నిబంధనలను పాటించే విధంగా చూడాలని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా ప్రజాస్వామ్య బంధంగా జరిగేందుకు ప్రజల సహకరించాలని కోరారు.

# ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఈఈగా మధుకర్



**భద్రాచలం, సెప్టెంబరు 29,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఈఈగా మధుకర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సత్యానంద్ బదిలీపై హైదరాబాద్ కు వెళ్లడంతో ఆయన స్థానంలో పాల్వంచ డివిజన్ డీఈగా పని చేస్తున్న మధుకర్ ఉద్యోగోన్నతిపై భద్రాచలంలో సోమవారం బాధ్యతలు చేపట్టారు.

# టీడీఏలో గిరిజన దర్బార్ నిర్వహణ



**భద్రాచలం, సెప్టెంబరు 29,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏలో సోమవారం ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ఉన్నందున గిరిజనుల సమస్యలకు సంబంధించి దరఖాస్తులు మాత్రమే స్వీకరించడం జరిగిందని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏడీఎం హెచ్వో సైదులు, రాజారావు పాల్గొన్నారు.

# ఆది కర్మయోగి అభియాన్ కమిటీ ఏర్పాటు



**ఆళ్ళపల్లి. సెప్టెంబర్29. ప్రజా జ్యోతి:** ఆళ్లపల్లి మండల పరిధిలోని ఐ టి డి ఏ పి ఓ. బి రాహుల్ ఆదేశానుసారంగా మారుమూల గిరిజన ప్రాంతాల సమస్యలను తెలుసుకొని గ్రామ కమిటీ నిర్వహించేకు ఆది కర్మయోగి అభియాన్ పథకం అభివృద్ధికిఎంతగానో ఉపయోగపడుతుందని అనంతోగు,రామానుజగూడెం, మర్కోడు గ్రామాలలో ఆదిసేవ కేంద్రాలను ఆది కర్మయోగి ఆధ్యాన్ బిఎఫ్ టి కమిటీ సభ్యులు .ఈ నేపథ్యంలో బి ఎఫ్ టి సభ్యులు బి బాబులాల్ ఈ ముత్తయ్య కే సీతారాములు, విజయ కుమారి, వి. పెద్దలయ్య, గ్రామ కమిటీ ఏర్పాటుచేసి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, డ్వాక్రామహిళలు, ఈజీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రాచలం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓటు చోరీపై విస్తృత ప్రచారం



**భద్రాచలం ,సెప్టెంబర్ 29,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్య ఆదేశాల మేరకు, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో విస్తృతంగా ఓటు చోరీ వ్యతిరేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన పరిమి శ్రీనివాసరావు గారు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న "ఓటు చోరీ" ఆరోపణల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఈ ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలందరి మద్దతు తో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాస్ గౌడ్, తమ్మల్ల వెంకటేశ్వర్లు, సేవాదళ్ మండల అధ్యక్షులు శీలం రామ్మోహన్ రెడ్డి, యువకాంగ్రెసు నాయకులు చింతిరాల సుధీర్, బత్తుల సాంబయ్య, ఆర్టీసీ ఐఎన్టియుసి నాయకులు మాధవరావు, ఎస్.ఎస్.రావు, గానుగ రమణ పాల్గొన్నారు.

# ప్రపంచంలో పూలేనే పూజించే ఏకైక పండుగ బతుకమ్మ:బండారి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి ):** కార్పొరేషన్ పరిధిలోని కూలిన హైస్కూల్ వెనుక సద్దుల బతుకమ్మ వేడుకలు మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్బండారి ఘనంగా నిర్వహించారు.తదనంతరం బండారి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ప్రతిగా నిలిచే బతుకమ్మ పండుగ అని తెలిపారు.ధనిక పేదన తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ. తెలంగాణ వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన బతుకమ్మ పండుగ అని తెలిపారు.ధనిక పేద అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి, గాజుల తిరుపతి గాజుల శ్రీనివాస్ రజినీకాంత్ బండారి,పందిరాజు తిరుపతి, కాళీ, పటాన్, నంది,శశి, నరసింహ, కుమార్, మహిళలు రూప,సుజాత వరాల రాజ్యలక్ష్మి సృజన,సౌజన్య, సంధ్య, రజిత, కల్పన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



## పోయి..రావమ్మా బతుకమ్మ

- జి.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- సెప్టెంబర్ 21 నుంచి 29 వరకు వైభవంగా బతుకమ్మ సంబరాలు
- సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న డాక్టర్ గడల శ్రీనివాసరావు
- మరో కొత్త కొత్తగూడెం నిర్మిద్దాం: గడల





**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి ):** జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం కొత్తగూడెం జనహిత ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిగా జివిస్సార్ ట్రస్ట్ చైర్మన్ మాజీ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాసరావు పాల్గొన్నారు. 9 రోజుల పాటు జనహిత ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ప్రతిరోజు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరి రోజైనా సద్దుల బతుకమ్మకు మహిళల ఆటపాటలతో జనహిత మారుమోగింది. ఈ బతుకమ్మ ఆటపాటలలో గడల శ్రీనివాసరావు ఆడి మహిళలకు మరింత ఉత్సాహాన్ని తెప్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డల మధ్య బతుకమ్మ ఆటలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొత్తగూడెం నా కర్మభూమి అని, గత నాలుగు సంవత్సరాల నుంచి జివిస్సార్ ట్రస్ట్ సేవలు కొనసాగిస్తున్నామని, విద్య,ఆరోగ్య,ఉపాధి, రంగంలో సేవలందించమన్నారు. నా శ్వాస ఉన్నంతకాలం జి ఎస్ ఆర్ సేవల కొనసాగుతాయి అని మరో కొత్త కొత్తగూడెం నిర్మిద్దాం అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు బహుమతిగా డా.గడల శ్రీనివాసరావు ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి కనకేశ్వరరావు పటేల్, రంగా కిరణ్, జోగారావు, అంజి, శ్రీనివాస్, హరి నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1, గ్రూప్ 2లో సత్తా చాటిన భరత్ చంద్ర



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** పట్టణానికి చెందిన భరత్ చంద్ర తన ప్రతిభతో, పట్టుదలతో అందరికీ ఆదర్శంగా నిలిచారు. టీఆర్ఎస్ పార్టీకి చెందిన వైరా మాజీ ఎమ్మెల్యే దివంగత మదన్ లాల్ మేనల్లుడు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు చంద్రకాంత్ నాయక్ సోదరుడైన భరత్ చంద్ర విద్యారంగంలోనే కాకుండా పోటీ పరీక్షల్లో కూడా అద్భుతమైన ప్రతిభ కనబర్చారు. స్థానిక సెయింట్ పాల్స్ స్కూల్లో పదో తరగతి వరకు చదివిన ఆయన, ఇంటర్మీడియట్‌ను హైదరాబాద్ నారాయణ జూనియర్ కాలేజీలో పూర్తి చేశారు. తరువాత ఐఐటి పాట్నాలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, ఢిల్లీలో రెండు సంవత్సరాలు సివిల్స్ కోచింగ్ తీసుకున్నారు. ఆ సమయంలో రెండుసార్లు యూపీఎస్సీ మెయిన్స్ వరకు అర్హత సాధించడం ద్వారా తన సామర్థ్యాన్ని చాటుకున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షల్లో అర్హత సాధించి ఉద్యోగం పొందటం భద్రాచలానికి గర్వకారణంగా నిలిచింది. తన కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అందుకోవచ్చని భరత్ చంద్ర తన విజయ గాథతో నిరూపించారు.

# త్రిశక్తి రూపాలలో సరస్వతిదేవి మూడోరూపం

- దుర్గాదేవి తన నిజరూపంతో సాక్షాత్కరింప చేయడమే సరస్వతి దేవి అవతార విశిష్టత
- అమ్మ బంగారువీణ ధరించి భక్తులకు దర్శనం ఇస్తారు....అర్చకులు పుండరీకాక్ష
- సరస్వతిదేవి అవతారంలో కనకదుర్గమ్మ చూసి తన్మయత్వం పొందిన భక్తులు





**అశ్వారావుపేట, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** దేవి శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రానికి చాలా విశిష్టత ఉందని, సోమవారం అమ్మ జగన్మాత, చదువుల తల్లి సరస్వతీ రూపంలో దర్శనమిచ్చేది ఈ రోజేనని అర్చకులు కే పుండరీకాక్ష, తెలిపారు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీని పురాణాలు అభివర్ణించాయని, శ్వేతపద్మాన్ని ఆసనంగా అధిష్టించి, వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఆదిశక్తి దూరం చేస్తుందన్నారు. త్రిశక్తి రూపాల్లో సరస్వతి మూడో రూపమని, సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవత అయిన ఈ తల్లిని ఆరాధించడం వల్ల బుద్ధి వికాసం,విద్యాలాభం కలుగుతాయన్నారు. అశ్వారావుపేటలోని శ్రీ షిర్డీసాయిబాబా ఆలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీ కోదండ రామాలయం, గుర్రాల చెరువు గ్రామశివారులోని స్వయంభుగా వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, డ్రైవర్స్ కాలనీలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయాలతో సహా పలు ఆలయాలలో భక్తులు అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.

> ››› త్రిశక్తి రూపాలలో సరస్వతి దేవి మూడో రూపం.. అర్చకులు కె పుండరీకాక్ష...

ఆస్వయుజ శుద్ధ సప్తమి ఎంతో విశిష్టమైన రోజు అని అమ్మవారి జన్మించిన మూలా నక్షత్రం కావడంతో సరస్వతి దేవిగా అమ్మ బంగారు వీణ ధరించి భక్తులను దీవిస్తారని అర్చకులు కే పుండరీకాక్ష భక్తులకు అమ్మవారి విశిష్టతను వివరించారు. మహా కాళి, మహాలక్ష్మి, మహా సరస్వతిగా శక్తి స్వరూపాలతో దుష్ట సంహారం చేసిన దుర్గాదేవి తన నిజరూపంతో సాక్షాత్కరింప చేయడమే శ్రీ సరస్వతి దేవి అలంకారం యొక్క విశిష్టత అన్నారు. భక్తుల అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానజ్యోతిని వెలిగించే జ్ఞానప్రదాయని సరస్వతి దేవి అని విద్యా బుద్ధి దయ ప్రదాయిక ఈ అమ్మ అని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఊరు... వాడా సంబురం

- సద్దుల బతుకమ్మతో వీడ్కోలు
- పెద్ద బతుకమ్మతో ముగిసిన బతుకమ్మ వేడుకలు







**అశ్వారావుపేట, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** పూలనే దేవతల రూపంలో కొలిచే అందమైన పండుగ బతుకమ్మ. సద్దుల బతుకమ్మను మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహిం చుకున్నారు. బతుకమ్మపండగలో చివర రోజు కావటంతో సద్దుల బతుకమ్మతో ఊరు వాడా సంబరాల్లో తేలిపోతుంది.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టేవిధంగా జరుపుకునే పూల పండుగే బతుకమ్మ. 9 రోజులపాటు వైభవంగా నిర్వహించే ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ, సద్దుల బతుకమ్మతో తొమ్మిదిరోజులపాటునిర్వహించారు. సద్దుల బతుకమ్మ అన్నింటి కంటే చాలా విభిన్నంగా ఉంటుంది. ఎనిమిది రోజులతో పోలిస్తే తొమ్మిదో రోజు పేర్చే బతుకమ్మచాలా పెద్దదిగా ఉంటుంది. అందుకే దీనిని పెద్ద బతుకమ్మ అనికూడా పిలుస్తారు. సద్దుల బతుకమ్మరోజు ఎన్నిరకాల పూలు దొరికితే అన్నిరకాల పూలు అమర్చుకుంటూ ఎత్తైన బతుకమ్మ తయారు చేస్తారు. అలాగే పెద్ద బతుకమ్మతో పాటు చిన్నబతుకమ్మ కూడా పెట్టుకుంటారు. పసుపుతో గౌరీ దేవిని చేసి పూజిస్తారు. అమ్మవారిని పూజించిన తర్వాతపసుపు తీసుకుని మహిళలు ఒకరికొకరు రాసుకుంటారు.

## ఆడబిడ్డల ఆనందోత్సవాలతో సద్దుల బతుకమ్మ వేడుకలు







**ఆళ్ళపల్లి, సెప్టెంబర్29, ప్రజాజ్యోతి:** ఆళ్ళపల్లి మండల మర్కోడు పంచాయతీ.. పలు గ్రామాలు ఈ రోజు సద్దుల బతుకమ్మ అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాల కాంతులతో నూతన వస్త్రాలతో ధరించి అందమైన ఆకృతులతో బతుకమ్మలను ఆకులు, రంగు రంగుల పూలతో అలంకరించి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ నేడు. చివరి రోజు సద్దుల బతుకమ్మ... సందడి అంతా ఆ రోజే కనిపిస్తుంది.ఊరూవాడలు పూలవనాలుగా మారాయి. వాడవాడలా పూలపండుగ సంబరాలు జరుగుతున్నాయి. పెత్రామాస నుంచి దుర్గాష్టమి వరకు తీరొక్క పూలతో బతుకమ్మను పేరుస్తూ.. మహిళలు ఆడుతారు. బతుకమ్మ వేడుకల్లో ప్రతి రోజూ.. ఓ ప్రత్యేకత. రోజుకో ప్రత్యేకమైన నైవేద్యాన్ని గౌరమ్మ తల్లికి సమర్పిస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మ అంటే.. ఇక ఆ సందడే వేరు. బతుకమ్మ పండుగలో భాగంగా చివరి రోజైన స ద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది. 9వ రోజు సద్దుల బతుకమ్మను ని ర్వహించే మహిళలు బతుకమ్మ ఘాటు దగ్గరికి వచ్చినటువంటి అన్నదమ్ములు అందరికీ తీపి ప్రసాదాలు పంచి బతుకమ్మ సంబరాలు పాలుపంచుకున్నారు.